ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.10.2024 మధ్యాహ్నం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని వైద్యులందరూ కొన్ని సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను అందిచాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 28న గుజరాత్ లో పర్యటించి పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ, విదేశాల ప్రజలతో తన మనసులోని భావాలను పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.
4. భారత్, న్యూజిలాండ్ ల మధ్య పూణెలో మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ లో న్యూజిలాండ్, భారత్ పై 113 పరుగుల తేడాతో విజయం సాధించింది.

-------------------------------

**EVE. PRESIDENT-CHHATTISGARH VISIT**

దేశంలోని వైద్యులందరూ కొన్ని సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను అందిచాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. నయ రాయ్ పూర్ లోని ఆయూష్ ఆరోగ్య విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఈరోజు రాష్ట్రపతి మాట్లాడారు.. మారుమూల ప్రాంతాలలో జీవించే వారి సంక్షేమం కోసం ఆధునిక

వైద్య సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలని కోరారు. నిరుపేద వర్గాలకు వైద్య సేవలు అందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను కోరారు. గత దశాబ్ద కాలంలో దేశంలో విశ్వజనీన ఆరోగ్య రక్షణ కల్పించడానికి అనేక చర్యలు తీసుకున్నట్లు రాష్ట్రపతి చెప్పారు. కాగా.. నిన్న సాయంత్రం నయా రాయపూర్ లో జరిగిన కార్యక్రమంలో 70 లక్షల మంది మహిళలకు మహాథారి వందన్ యోజన్ 9 వ విడత నిధులను ఆన్ లైన్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి లబ్దిదారులతో ముచ్చటించారు.

**NSD**

----------------------------

**REV PM-GUJARAT VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లుండి గుజరాత్ లో పర్యటించి పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. నరేంద్ర మోదీ స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాచ్చేజ్ తో కలిసి టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లిమిటెడ్ క్యాంపస్ లో సీ 295 సైనిక విమానాల తయారీకి సంబంధించి టాటా ఎయిర్ క్రాఫ్ట్ కాంప్లెక్స్ ను ప్రారంభిస్తారు. దీంతో భారత్ లో సైనిక విమానాల కోసం మొదటి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్ అవుతుంది. అనంతరం ప్రధానమంత్రి భారతమాత సరోవర్ ను ప్రారంభించి ఆమ్రేలి జిల్లాలో 4 వేల 900 కోట్ల రూపాయల విలువ గల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలోని ఆమ్రేలి, జామ్ నగర్, మోర్బీ, దేవభూమి ద్వారక, జునాగఢ్, పోర్ బంధర్, కచ్, బోతాడ్ జిల్లాల పౌరులకు ప్రయోజనం చేక రుస్తాయి, అలాగే ప్రయాణ సౌకర్యం నిమిత్తం ప్రధానమంత్రి 2 వేల 800 కోట్ల రూపాయల విలువ గల వివిధ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు,

ప్రారంభోత్సవాలు చేస్తారు. అలాగే ప్రధానమంత్రి దాదాపు ఒక వెయ్యి 11 వందల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన బుజ్జు – నాలియ రైలు గాజ్ కన్వర్షన్ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తారు. అమ్రేల్లి జిల్లాలో నీటి సరఫరా విభాగం సహకారంతో 700 కోట్ల రూపాయల విలువ గల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. దినిలో నావ్ డా నుంచి చావడ్ బల్క్ పైప్ లైన్ ప్రాజెక్టు వల్ల అదనంగా 28 కోట్ల లీటర్ల నీరు 1298 గ్రామాల్లో 36 నగరాల్లో 67 లక్షల కుటుంబాలకు నీరు అందుతుంది. అలాగే ప్రధానమంత్రి పలు పర్యాటక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఇందులో ప్రధానమైంది పోరు బందర జిల్లాలో మోకర్ సాగర్ వద్ద కర్లీ రిజర్వాయర్ నిర్మాణం. దీని వల్ల ఈ ప్రాంతం ప్రపంచ స్థాయి పర్యావరణ, పర్యాటక కేంద్రంగా మారుతుంది.

**NSD**

-----------------------------

**SPAIN PRESIDENT**

స్పెయిన్ దేశ అధ్యక్షుడు పెడ్రో సాచ్చేజ్ రేపటి నుంచి మూడు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు. అతనితో పాటు అతని జీవిత భాగస్వామి బెగాన గోమజ్ ఉంటారు. ఆయన భారత్ లో పర్యటించడం ఇదే మొదటిసారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే 18 ఏళ్ల తర్వాత స్పెయిన్ అధ్యక్షుడి పర్యటన జరగడం విశేషం. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ అధ్యక్షుడు బహుపాక్షిక సమావేశాల్లో చాలాసార్లు కలుసుకున్నారు. ఈ పర్యటనలో ఇరు నేతలు ముఖ్యంగా ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఎయిర్ బస్సు స్పెయిన్ తో కలిసి టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ ఎర్పాటు చేస్తున్న గుజరాత్ వడోధరాలోని సీ-295 సైనిక విమానం ఫైనల్ అసెంబ్లీ లైన్ ప్లాంట్ ను ఇరు నేతలు

ప్రారంభిస్తారు. మన దేశ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పెయిన్ అధ్యక్షున్ని అధికారికంగా కలిసి చర్చలు జరుపుతారు. స్పెయిన్ అధ్యక్షుడు సాచ్చేజ్ ముంబైని కూడ సందర్శిస్తారు. అక్కడి వాణిజ్య పరిశ్రమల నాయకులతో చర్చిస్తారు. చలనచిత్ర పరిశ్రమ ప్రముఖులతో సంభాషిస్తారు. కాగా ఈ పర్యటనలో అనేక అవగాహన ఒప్పందాలపై ఇరు నేతలు సంతకాలు చేస్తారని దీంతో ద్వైపాక్షిక సహకారం మరింత బలపడుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

**NSD**

----------------------------

**SARDAR PATEL MEMORIAL LECTURE-ISRO CHIEF**

ఒక దేశానికి అతిపెద్ద బలం తన సొంత గడ్డ నుంచి అంతరిక్ష వ్యోమ నౌకను ప్రయోగించే సామర్థ్యాన్ని కలిగి ఉండటమని, అవె మనం సాధించామని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ అన్నారు. న్యూఢిల్లీలోని ఆకాశవాణి రంగ్ భవన్‌లో 2024 సర్దార్ పటేల్ స్మారక ఉపన్యాసం చేశారు. "ఇండియన్ స్పేస్ ఒడిస్సీ: ఇన్ సెర్చ్ ఆఫ్ న్యూ ఫ్రాంటియర్స్" అనే అంశంపై ప్రసంగించారు. మాజీ ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జ్ఞాపకార్థం ప్రసార భారతి ఈ ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసింది.

**NSD**

----------------------

**HELMET**

నాణ్యత లేని హెల్మెట్లను వినియోగించకుండ వినియోగదారులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా వినియోగదారుల వ్యవహారాల శాఖ దేశ వ్యాప్తంగా ప్రచార

కార్యక్రమాన్ని చేపట్టింది. హెల్మెట్ తయారీ సంస్థలు, రిటేలర్లు, ద్విచక్ర వాహనదాలకు ఈ సందర్భంగా అవగాహన కల్పిస్తారు. వాహనదారుల జీవితాలు హెల్మెట్ల వినియోగంపై ఆధారపడి ఉన్నందున నాణ్యత రహిత హెల్మెట్లను మార్కెట్ నుంచి తొలగించి బీఐఎస్ ధృవీకరణ గల హెల్మెట్లను వినియోదించడానికి జాతీయ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి కరే తెలిపారు.

**NSD**

-------------------------------

**ESI SCHEME**

ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సురెన్స్ పథకం కింద ఈ ఏడాది ఆగస్టు నాటికి 20 లక్షల 74 వేల మంది కార్మికులు నమోదు చేసుకున్నారని కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆగస్టులో ఈఎస్ఐ పథకం కింద 28 వేల 917 కొత్త సంస్థలను ఈ పథకం కింద తీసుకువచ్చారు. గత సంవత్సరం ఆగస్టు నెలతో పోలిస్తే ఈ సంవత్సరం రిజిస్ట్రేషన్ల నమోదు 6.8 శాతం పెరిగింది.

**NSD**

--------------------------------

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ, విదేశాల ప్రజలతో తన మనసులోని భావాలను పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది 115వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ యొక్క అన్ని నెట్‌వర్క్ లపై, AIR న్యూస్ వెబ్‌సైట్, newssonair మొబైల్

యాప్‌లో కూడా ప్రసారమవుతుంది. ఇది AIR న్యూస్, DD న్యూస్, PMO, సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖల YouTube ఛానెళ్ళలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుంది. హిందీ ప్రసంగం తర్వాత వెనువెంటనే ఆయా ప్రాంతీయ భాషల్లో అనువాద ప్రసంగం కూడా ప్రసారమవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాధాన్ని పునఃప్రసారం చేస్తాయి.

**NSD**

----------------------------

**INDIA NZ SECOND TEST**

భారత్, న్యూజిలాండ్ ల మధ్య పూణెలో  మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ లో న్యూజిలాండ్, భారత్ పై 113 పరుగుల తేడాతో ఆట మూడవ రోజునే విజయం సాధించింది. న్యూజిలాండ్ నిర్ధేశించిన 359 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన భారత జట్టు తన రెండవ ఇన్నింగ్స్ లో 245 పరుగులకే ఆలౌట్ అయ్యింది. మరో మ్యాచ్ మ్యాచ్ మిగిలి ఉండగానే 3 టెస్టుల మ్యాచ్ ల సిరీస్ ను న్యూజిలాండ్ కైవసం చేసుకున్నట్లైంది. మొదటి ఇన్నింగ్స్ లో న్యూజిలాండ్ 79.1 ఓవర్లలో 259 పరుగులు చేయగా, భారత జట్టు ఇందుకు ప్రతిగా 45.3 ఓవర్లలో 156 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో మొదటి ఇన్నింగ్స్ లో పై చేయి సాధించిన న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 255 పరుగులు చేసింది. భారత్ మాత్రం 60.2 ఓవర్లలో 245 పరుగులు మాత్రమే చేయగలిగింది.

**NSD**

---------------------

**GUSSADI KANAKARAJU**

అనారోగ్యంతో నిన్న సాయంత్రం మరణించిన పద్మశ్రీ పురస్కారం గ్రహీత, గుస్సాడీ నృత్య కళాకారుడు కనకరాజు కు ఈ రోజు తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి గ్రామంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియల్లో స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ శ్రీనివాస రావులు ఇతర అధికారుల పాల్గొన్నారు.

**PTC**

---------------------

## స్కిల్స్ విశ్వవిద్యాలయం

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో మీర్ ఖాన్ పేటలో స్కిల్స్ విస్వవిద్యాలయ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (MEIL) ముందుకొచ్చింది. మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి 200 కోట్లు రూపాయలు కేటాయించింది. వీటితో విశ్వ విద్యలయం కు అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది.

**PN**

-----------------------------

**GAURAV** **EP-I**
**26.10.2024**

**REV PM-GUJARAT VISIT**

Prime Minister Narendra Modi will visit Gujarat on the 28th of this month, where he will inaugurate and lay the foundation stones for several projects. During the visit, Mr. Modi, along with **Spanish President** Pedro Sanchez, will inaugurate the TATA aircraft complex for manufacturing C-295 aircraft at the TATA Advanced Systems Limited campus. The facility will be the first private sector Final Assembly Line for military aircraft in India.

Prime Minister Modi will also inaugurate the Bharat Mata Sarovar and lay the foundation stone for projects worth around 4,900 crores at Amreli. These projects will benefit the citizens of Amreli, Jamnagar, Morbi, Devbhoomi Dwarka, Junagadh, Porbandar, Kachchh, and Botad districts of the state.

In a bid to improve connectivity, the Prime Minister will inaugurate and lay the foundation for various road projects worth more than 2,800 crore rupees. He will also dedicate to the nation the Bhuj-Naliya Rail Gauge Conversion Project, completed at a cost of around 1,100 crore rupees.

Mr. Modi will also inaugurate various developmental projects worth over 700 crore rupees from the water supply department in Amreli district. The projects include the Navda to Chavand bulk pipeline, which will provide an additional 28 crore litres of water to approximately 67 lakh beneficiaries across 36 cities and 1,298 villages.

The Prime Minister will also lay the foundation stone for tourism-related development initiatives, which include transforming the Karli Recharge Reservoir at Mokarsagar in Porbandar district into a world-class sustainable eco-tourism destination.

**<><><>SUMIT/SUPARNA/1731 HRS**

**GAURAV** **EP-II**
**26.10.2024**

**INDIA NZ SECOND TEST**

In cricket, New Zealand triumphed over India by a margin of 113 runs on the third day of the second Test match at the Maharashtra Cricket Association Stadium in Pune. Chasing a target of 359 runs set by New

Zealand, India was all out for 245 in their second innings on day three. With this victory, the visitors have clinched the three-match series.

In the first innings, New Zealand amassed a total of 259 runs in 79.1 overs. In response, Team India scored 156 runs in 45.3 overs. With a substantial lead, New Zealand entered their second innings, totaling 255 runs in 69.4 overs, while India scored 245 in 60.2 overs.

**<><><>ANKIT/JIGYASA/NET/1627 HRS.**

**GAURAV EP-I**
**26.10.2024**

**SPAIN PRESIDENT**

President of Spain, Pedro Sanchez, will pay an official visit to India from tomorrow until 29th October. He will be accompanied by his spouse, Begona Gomez. The External Affairs Ministry said in a statement that this will be his first visit to India. The visit of the President of Spain is taking place after 18 years. Earlier, Prime Minister Modi and President Sanchez have met several times on the sidelines of multilateral meetings. During the visit, President Sanchez will hold delegation-level talks with Prime Minister Modi. The two leaders will inaugurate the Final Assembly Line Plant of C295 aircraft at Vadodara, a flagship 'Make in India' initiative in the aviation sector, which is being set up by Tata Advanced Systems in collaboration with Airbus Spain. External Affairs Minister Dr. S. Jaishankar will also call on President Sanchez during his visit. President Sanchez will also visit Mumbai, where he will interact with trade and industry leaders, think tanks, and the film industry. A number of MoUs and agreements are expected to be signed during the visit, which shall give a fillip to bilateral cooperation.

**<><>Suparna/1601 hrs**

**GAURAV EP-I 26.10.2024**

**SARDAR PATEL MEMORIAL LECTURE-ISRO CHIEF**

ISRO Chairman Dr. S. Somanath today said the biggest strength of a country is the ability to launch spacecraft from its own soil. He said this

while delivering the Sardar Patel Memorial Lecture 2024 at Akashwani's Rang Bhawan in New Delhi. He is speaking on "Indian Space Odyssey: In Search of New Frontiers." The lecture is organized by Prasar Bharati in memory of Sardar Vallabhbhai Patel.

**<><>Adarsh/Ph/Suparna/1659 hrs**

**GAUAV:AK** **EP-I**
**26.10.2024**
**EVE. PRESIDENT-CHHATTISGARH VISIT**

President Droupadi Murmu has said that all doctors should dedicate a few years of their professional life to rural areas. Addressing the convocation ceremonies of the University of Health Sciences and AYUSH located at Nava Raipur, the President said that states like Chhattisgarh have inexhaustible reserves of herbs. President Murmu said that, along with documenting it, research based on it should be promoted.

Earlier in the day, President Droupadi Murmu attended the convocation ceremonies of the Indian Institute of Technology (IIT) Bhilai. Speaking on the occasion, the President said that the tribal people are a storehouse of knowledge accumulated through a natural lifestyle. President Murmu said that by learning from the lifestyle of the tribal people, one can make a significant contribution to the sustainable development of the country. The President said that the complete development of the country is possible only when there is active participation of tribal people in the development process. The President also awarded gold medals to the students.

<><><>

**VIKALP SHUKLA/Chhattisgarh/MAIL/1754 HRS**